# నేడు అవలంబించాల్సిన తొమ్మిది ముఖ్యమైన సైబర్ సెక్యూరిటీ అలవాట్లు



### 1. మీరు క్లిక్ చేయడానికి ముందు పాజ్ చేయండి!

*మీకు తెలిసిన వారి నుండి వచ్చినట్లు కనిపించినప్పటికీ లింక్‌లను క్లిక్ చేసే ముందు లేదా అటాచ్‌మెంట్‌లను తెరిచే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి.*

- తెలియని లింక్‌లపై క్లిక్ చేయడానికి బదులుగా, ఎల్లప్పుడూ వెబ్‌సైట్‌లను తెలిసిన, చట్టబద్ధమైన మూలం గల వాటి ద్వారా (ఉదా. HTTPS) నావిగేట్ చేయండి.
- అటాచ్‌మెంట్ ఊహించనిదిగా అనిపిస్తే, విశ్వసనీయ పద్ధతి ద్వారా పంపిన వారితో నిర్ధారించండి లేదా సురక్షితంగా ఉండటానికి క్లిక్ చేయకండి.



### 2. వ్యక్తిగత సమాచారం కోసం అభ్యర్థనలను ధృవీకరించండి

*ప్రైవేట్ డేటా కోసం అభ్యర్థనలను ఎల్లప్పుడూ నిర్ధారించండి—అది మీదైనా లేదా వేరొకరిదైనా.*

- స్కామర్‌లు విశ్వసనీయ పరిచయస్తుల వలె సులభంగా నటించగలరు.
- అసాధారణ కార్యకలాపాల కోసం ఆర్థిక నివేదికలు మరియు క్రెడిట్ నివేదికలను క్రమం తప్పకుండా సమీక్షించండి.
- అనేక ఫిషింగ్ సందేశాలు అక్షర మరియు వ్యాకరణ దోషాలను కలిగి ఉంటాయి.
- అభ్యర్థన చట్టబద్ధమైనదా కాదా అని పరిగణించండి. వ్యక్తి లేదా సంస్థకు ఆ సమాచారం అవసరమా?

### 3. మీ పాస్‌వర్డ్‌లను నియంత్రించండి

*మీ ఖాతాలను సురక్షితంగా ఉంచుకోవడానికి బలమైన, సంక్లిష్టమైన పాస్‌వర్డ్‌లను సృష్టించడం మరియు వాటిని తెలివిగా నిర్వహించడం చాలా అవసరం.*

- విభిన్న ఖాతాల కోసం ప్రత్యేక పాస్‌వర్డ్‌లను ఉపయోగించండి.
- పనికి సంబందించిన మరియు వ్యక్తిగత పాస్‌వర్డ్‌లను వేరుగా ఉంచండి.
- పాస్‌వర్డ్‌లను ఎప్పుడూ షేర్ చేయవద్దు.
- పాస్‌వర్డ్‌ను తరచుగా మార్చండి.
- బ్రౌజర్‌లలో పాస్‌వర్డ్‌లను సేవ్ చేయడాన్ని నిలిపివేయండి.
- అదనపు భద్రత కోసం బహుళ-కారకాల ప్రమాణీకరణ (ఎం.ఎఫ్.ఏ) ని ప్రారంభించండి.



### 4. మీ పరికరాలను భద్రపరచండి

*దూరంగా వెళ్ళేటప్పుడు మీ వర్క్ స్పేస్‌ను లాక్ చేయండి మరియు మీ పరికరాలను రక్షించండి.*

- మీ కంప్యూటర్ స్క్రీన్‌ను ఎల్లప్పుడూ లాక్ చేయండి.
- మీ ఫోన్ మరియు పోర్టబుల్ పరికరాలను మీతో తీసుకొనివెళ్ళండి లేదా వాటిని భద్ర పరచండి.
- సాధ్యమైనప్పుడల్లా బలమైన ప్రమాణీకరణ పద్ధతులను ఉపయోగించండి.



### 5. ముఖ్యమైన ఫైల్‌లను బ్యాకప్ చేయండి

*మీ క్లిష్టమైన డేటా క్రమం తప్పకుండా బ్యాకప్ చేయబడిందని నిర్ధారించుకోండి.*

- బ్యాకప్‌లను అసలైన వాటి నుండి వేరే ప్రదేశంలో నిల్వ చేయండి.
- సంస్థ ఆమోదించిన నిల్వ పరిష్కారాలను ఉపయోగించండి.
- బ్యాకప్‌లు సరిగ్గా పనిచేస్తున్నాయని నిర్ధారించుకోవడానికి వాటిని క్రమం తప్పకుండా పరీక్షించండి.



### 6. అనుమానాస్పద కార్యాచరణను రిపోర్ట్ చేయండి

*ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే, మీ ప్రవృత్తిని విశ్వసించండి- దానిని నివేదించండి!*

- మీ సూపర్‌వైజర్‌ని హెచ్చరించండి మరియు అనుమానిత స్కామ్‌లు లేదా అనుమానాస్పద కార్యకలాపాలకు సంబందించి మీ సంస్థ యొక్క రిపోర్టింగ్ ప్రోటోకాల్‌ను అనుసరించండి.



### 7. మీతో పాటు ఇతరులకు అవగాహన కల్పించండి

*తాజా సైబర్ సెక్యూరిటీ బెదిరింపులు మరియు ట్రెండ్‌ల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోండి.*

- మీకు అవకాశం వచ్చినప్పుడు శిక్షణా సమావేశాలకు హాజరవ్వండి మరియు సహోద్యోగులతో మీ జ్ఞానాన్ని పంచుకోండి.
- మంచి సమాచారం ఉన్న బృందం సైబర్ బెదిరింపులకు వ్యతిరేకంగా పోరాడడానికి మీ మొదటి శ్రేణి రక్షణ కవచం.



**8. సురక్షిత నెట్‌వర్క్‌లను ఉపయోగించండి**

*ఎల్లప్పుడూ సురక్షిత నెట్‌వర్క్‌లకు కనెక్ట్ అవ్వండి, ముఖ్యంగా సున్నితమైన సమాచారాన్ని యాక్సెస్ చేస్తున్నప్పుడు.*

- ఆర్థిక లావాదేవీలు లేదా ముఖ్యమైన పనుల కొరకు పబ్లిక్ Wi-Fi ని నివారించండి.
- అదనపు రక్షణ కోసం అవసరమైనప్పుడు వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్ (VPN) ని ఉపయోగించండి.



**9. సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండండి**

*మీరు ఆన్‌లైన్‌లో షేర్ చేసే వ్యక్తిగత సమాచారాన్ని పరిమితం చేయండి. తద్వారా మీరు మీ గోప్యతను రక్షించుకోవచ్చు, మీ భద్రతను మెరుగుపరచవచ్చు మరియు మరింత సానుకూల ఆన్‌లైన్ అనుభవాన్ని సృష్టించవచ్చు.*

- సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో గోప్యతా సెట్టింగ్‌లను సమీక్షించండి.
- స్నేహితుని అభ్యర్థనలు మరియు మీ సమాచారానికి పొంద గలుగు వారిని గుర్తుంచుకోండి; లాక్ చేయబడిన ప్రొఫైల్ నుండి అభ్యర్థనలను అంగీకరించవద్దు.
- సంభావ్య ప్రమాదాలను తగ్గించడానికి మీ ఆన్‌లైన్ ఉనికిని క్రమం తప్పకుండా పరీక్షించండి.

**గుర్తుంచుకోండి: సైబర్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత!**